క్లుప్తంగా

కాంగ్రెస్ నాయకులే ఆవిష్కరించారు..!

ఆత్మకూరు : మండలంలోని పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేయాల్సి ఉంది. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో ఆయన ఆవిష్కరణను రద్దు చేసుకోగా కాంగ్రెస్ నాయకులే హడావుడిగా శిలాఫలకాలను ఆవిష్కరించారని పలువురు చర్చించుకుంటున్నారు.

మహిళ ఆత్మహత్య


రమ (ఫైల్)

నడికూడ : అనారోగ్యం వెంటాడడంతో మనస్థాపం చెందిన మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని సర్వాపూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. సర్వాపూర్ గ్రామానికి చెందిన దండు రమ (54) కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురైన ఆమె.. బుధవారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి గ్రామ శివారులో గల మల్లన్న కుంట చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలి భర్త రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం


రవి (ఫైల్)

ఎల్కతుర్తి : బైక్‌పై వెళ్తుండగా పంది అడ్డు వచ్చి ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనదారుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన మండల కేంద్రం సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన పోలు రవి(45) ద్విచక్రవాహనంపై కుటుంబంతో సహా హుజూరాబాద్ నుంచి ఎల్కతుర్తి మండలం దామెరకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎల్కతుర్తి సమీపంలో ద్విచక్ర వాహనానికి వరాహం (పంది) అడ్డువచ్చి ఢీ కొట్టింది. ఈ సంఘటనలో అతడు రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సమాచారం. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన గోలి నారాయణరెడ్డి, కొమరాజు సుధాకర్ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శ..

పరకాల : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విజయ్‌పాల్‌రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. విజయ్‌పాల్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు వెంకట్‌రెడ్డి చిత్రపటానికి ప్రవీణ్‌కుమార్‌తో పాటు బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్స్, నాయకులు నివాళులర్పించారు.

జాతీయ స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థినుల ఎంపిక

మడికొండ: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు ఈనెల 26వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు క్రీడాకారులు పి.శరణ్య, జ్యోతి, అంజలిని ప్రిన్సిపాల్‌తోపాటు పీడీ పద్మ, పీఈటీ సరిత, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

స్కాలర్స్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

కాజీపేట అర్బన్: నిట్ వరంగల్‌లో స్కాలర్స్ ప్రీమియర్ లీగ్ –25 క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. రీసెర్చ్ స్కాలర్స్ పరిశోధనలతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. పోటీల్లో పది టీంలు పాల్గొననున్నాయి. కార్యక్రమంలో డీన్ శ్రీనివాసాచార్య, స్పోర్ట్స్ సెంటర్ అధిపతి పి.రవికుమార్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

హన్మకొండ: పేరుకుపోయిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ ఉపాధ్యాయులు కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు కోసం ప్రచారంలో భాగంగా హనుమకొండకు వచ్చిన పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముదిరేసి చెన్నయ్యను హరిత కాకతీయ హోటల్‌లో బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల్‌కార్ వెంకటేష్, రమేష్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

శాయంపేటలో కుక్కల బెడద


మండల కేంద్రంలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు


కుక్కలు కరవడంతో వ్యాక్సిన్ల కోసం క్యూ కట్టిన మహిళలు (ఫైల్)

- దాడిలో గాయపడుతున్న గ్రామస్తులు
- వ్యాక్సిన్ల కోసం పీహెచ్‌సీలో జనం బారులు
- పట్టించుకోని అధికారులు

శాయంపేట : మండల కేంద్రంలో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రతరం అవుతుంది. ప్రతి వీధిలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రధాన రహదారిలో వెళ్లే ద్విచక్ర వాహనదారులు కుక్కల బెడదతో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల ఏకంగా 14 మందిని పిచ్చికుక్క కరవడంతో ప్రజలు భయాందోళ చెందుతున్నారు. దీంతో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ సిబ్బంది పిచ్చి కుక్కపై కర్రలతో దాడి చేసి హతమార్చారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని చిన్నపిల్లల వెంబడించి గాయపరుస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల ఉదయం వాకింగ్‌కి వెళ్లి వస్తుండగా చేనేత సొసైటీ ఎదుట ఒకేసారిగా 10 కుక్కలు గ్రామానికి చెందిన ఉప్పునూతుల దేవేందర్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో ప్రతిరోజు ఒకరైనా కుక్కల బారిన పడాల్సి వస్తుందని, చిన్నారులు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటేనే జంకుతున్నారని, అధికారులు ఇప్పటికైనా స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని స్థానికులు, వాహనదారులు తదితరులు కోరుతున్నారు.


కుక్క దాడిలో గాయపడిన విజయ్‌కుమార్

భయాందోళన తప్పడం లేదు



రోజురోజుకు కుక్కల దాడులు తీవ్రతరం కావడంతో బయటి కెళ్లాలంటే భయమేస్తోంది. రోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే బాటసారులు కుక్కల బెడదతో జంకుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని కుక్కల బెడదను నివారించాలి.

– బొల్లపల్లి సదానందం

బీసీ యుద్ధభేరిని జయప్రదం చేయాలి


ముల్కనూరులో బీసీ యుద్ధభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎల్కతుర్తి : బీసీ నిరుద్యోగులు పాలిట శాపంగా మారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను వెంటనే రద్దు చేయాలని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు, ఎల్కతుర్తి ఎస్ఎంఆర్ గార్డెన్‌లో బీసీ యుద్ధభేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం తేవాలన్నారు. బీసీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటి అమలుకై ఫిబ్రవరి 2న హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించే హలో బీసీ–చలో వరంగల్ సభకు బీసీలంతా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎదులపురం తిరుపతి, నాయకులు వంగ రవీందర్, పద్మ, సురేందర్, రమేశ్, ప్రకాశ్, పృథ్వీరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



ఐనవోలు : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న తాలుక స్థాయి యువజన క్రీడోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ముఖ్య అతిథులుగా ఎంఈఓ పులి ఆనందం, ఎస్సై పస్తం శ్రీనివాస్ హాజరై విజేతలకు బహుమతులు అందించారు. వాలీబాల్ పురుషుల విభాగంలో మొదటి బహుమతి పున్నేలు గ్రామానికి, రెండో బహుమతి ఐనవోలు ఎంజేపీకి, కబడ్డీ మహిళల విభాగంలో మొదటి బహుమతి ఐనవోలు కేజీబీవీ కళాశాల విద్యార్థులకు, రెండో బహుమతి మహిళా సంఘాలకు, రన్నింగ్, షటిల్ ఐనవోలు ఎంజేపీ ఐనవోలు విద్యార్థికి అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఎస్ఓ సునీత, మాజీ ఉప సర్పంచ్ అడ్డగూడి సతీష్, యువజన నాయకులు కొత్తూరి సునీల్, చిన్నపెల్లి రాజు, సందీప్ పాల్గొన్నారు.

పొదుపుతో కుటుంబానికి ఆర్థిక ప్రగతి

- సీఐ సంతోశ్

ఆత్మకూరు : పొదుపుతోనే కుటుంబానికి ఆర్థిక ప్రగతి లభిస్తుందని సీఐ సంతోశ్ అన్నారు. మండలంలోని హౌజ్‌బుజుర్గులో చేయూత పురుషుల పొదుపు సంఘం ద్వితీయ వార్షికోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. 600 మంది సభ్యులతో సంఘం ఏర్పాటు చేసుకొని రూ.45 లక్షల నిధులు సమకూర్చడం, షురిటీ లేకుండా అప్పులు ఇవ్వడం హర్షించదగిన విషయమన్నారు. గ్రామ ప్రజలంతా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం సంఘం వ్యవస్థాపకుడు నీల రవీందర్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రతి పౌరునికి సంఘంలో సభ్యత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో సభ్యత్వాన్ని పెంచి వారి కుటుంబ అవసరాలు తీర్చే విధంగా సంఘం తోడ్పడుతుందన్నారు. నేరుడుపల్లి సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, సభ్యులు పూర్ణచందర్, రాంబాబు, సయ్యద్ మౌల, సయ్యద్ కరీం, గుండెబోయిన రాజు, నీలం కుమార్, షేక్ హుస్సేన్, దుప్పటి శంకర్, షేడ్ అఫ్జల్ పాల్గొన్నారు.

శాయంపేట : భారతీయ స్టేట్ బ్యాంకు కల్పిస్తున్న వ్యక్తిగత ప్రమాద బీమాను ప్రతిఒక్కరూ పొందాలని భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ రాజేశ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఏడాదికి రూ.2,000 ప్రీమియంతో రూ.40లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. భారతీయ స్టేట్ బ్యాంక్‌లో రూ.100కు 2లక్షలు, రూ.2 వేలకు 40లక్షల బీమా సదుపాయం ఉందని పేర్కొన్నారు. 18 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వయస్సు కలిగినవారు అర్హులని తెలిపారు. రోడ్డు ప్రమాదం, కరెంట్ షాక్, భూకంపం, పాము, తేలు కాటు మరణాలకు ఈ పాలసీలు వర్తిస్తాయని తెలిపారు.


ఎల్కతుర్తి : బీమా చెక్కు అందజేస్తున్న విశాల సహకార సంఘం చైర్మన్ రవీందర్‌గౌడ్

బీమా చెక్కు అందజేత

ఎల్కతుర్తి : మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్ కొన్నిరోజుల క్రితం మృతిచెందగా మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్ నుంచి ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకంలో భాగంగా మంజూరైన రూ.2లక్షల (ఇన్సూరెన్స్) బీమా చెక్కును అతడి భార్య హింగె పద్మకు ఆ సహకార సంఘం అధ్యక్షుడు శ్రీపతి రవీందర్‌గౌడ్ బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన పథకానికి రూ.456 చెల్లించి ఇన్సూరెన్స్ పొందాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మంద స్రవంతి, ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్ పర్సన్‌కు సన్మానం

కమలాపూర్ : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ పులి ప్రియాంక ను తెలంగాణ పల్లె దవాఖాన వైద్యుల అసోసియేషన్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రియాంకకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పల్లె దవాఖాన వైద్యుల అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ నవీన్‌కుమార్, పల్లె దవాఖాన వైద్యులు తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కోర్టు జీపీని కలిసిన న్యాయవాదులు

పరకాల : జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ (జీ.పీ) కె.నర్సింగరావును పరకాలలోని న్యాయవాదులు ఏజీపీ లక్కం శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండెల భద్రయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పరకాల ఏజీపీగా నియామకమైన శంకర్‌ను సన్మానించిన జీపీ నర్సింగరావు.. న్యాయ సలహాలు, సూచనలు ఇచ్చారు.

కుల దురహంకార హత్యలను అరికట్టాలి

ఆత్మకూరు : కుల దురహంకార హత్యలను అరికట్టాలని దళిత బహుజన ఫ్రంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కర్ణాకర్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. సూర్యపేట జిల్లాలో దళిత యువకుడిని హత్య చేశారని, గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రతినెల చివరన పౌరహక్కుల దినోత్సవాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దళితులపై దాడులు, హత్యలు అధికమవుతున్నాయని, ప్రభుత్వాలు వెంటనే స్పందించి వాటిని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు.


ఎంజేపీ విద్యార్థుల క్షేత్ర పరిశీలన


ములుకనూరు డెయిరీని పరిశీలిస్తున్న ఎంజేపీ విద్యార్థులు


కమలాపూర్ : మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు తమ క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం ములకనూరు స్వశక్తి పాల డెయిరీ, ములకనూరు రైతు సహకార గ్రామీణ బ్యాంకు, జిన్నింగ్ మిల్లు, పత్తి బేళ్ల ఏర్పాటు, కొత్తపల్లిలోని విత్తనోత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. డెయిరీలో పాలు సేకరించే విధానం, ప్యాకింగ్ విధానం, తీపి పదార్థాల తయారీ విధానాన్ని పరిశీలించారు. మహిళా స్వశక్తి డెయిరీ సాధించిన ప్రగతి, విజయాలు, రికార్డులు, పాల ఉత్పత్తిలో పురోగమిస్తున్న తీరును డాక్యుమెంటరీ ద్వారా, సహకార గ్రామీణ బ్యాంకు నేపథ్యాన్ని ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. విత్తనోత్పత్తి ప్రక్రియ ఎలా జరుగుతుంది, దానిలోని అంశాలు, ప్యాకింగ్ తదితర విధానాన్ని పరిశీలించి పలు విషయాలను తెలుసుకున్నారు. ఎంజేపీ గురుకుల పాఠశాల పీఎంఎ పథకానికి ఎంపికై నందున గ్రామీణ నేపథ్యం, రైతుల పరస్పర సహకారం, ఆర్థిక స్వావలంబన కోసం ఆసియా ఖండంలోనే రెండో అతి పెద్ద బ్యాంక్‌గా పేరు గడించిన ములకనూరు బ్యాంకుకు విద్యార్థులను క్షేత్ర ప్రదర్శనకు తీసుకెళ్లినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంగ, సుమారు 700 మంది విద్యార్థులు, 30 మంది ఉపాధ్యాయులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

కమలాపూర్ : రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ సూచించారు. బుధవారం ఆయన స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కూడలి వద్ద ట్రాలీ ఆటో డ్రైవర్లు, కూలీలకు రోడ్డు ప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులు, కూలీలను తరలించవద్దన్నారు. అతివేగం, అజాగ్రత్త ప్రమాదాలకు దారి తీస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడుపవద్దన్నారు. ఒక్కరి అజాగ్రత్త కారణంగా ఎందరో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాలీ, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, కూలీలు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ

గుడుంబా తయారీ, విక్రయం నేరం



శాయంపేట : గుడుంబా తయారీ, విక్రయం చట్టరీత్యా నేరమని ఎస్సై పరమేశ్ అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామంలో గుడుంబా రవాణా జరుగుతుందనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. కొప్పుల గ్రామ శివారులో గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన అజ్మీరా రాజు, గుగులోతు రాజు గుడుంబా తరలిస్తుండగా పట్టుకొని తనిఖీ చేయగా 100లీటర్ల గుడుంబా లభించిందన్నారు. దీంతో గుడుంబా, బైక్‌ను స్వాధీనం చేసుకొని ఇరువురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు. గుడుంబాతో సామాన్యుల ప్రాణాలు పోతున్నాయని, తయారీ, విక్రయం మానుకోవాలని హెచ్చరించారు.

బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలి

- యూత్ కాంగ్రెస్ నాయకుల ధ్వజం


కమలాపూర్ : బండి సంజయ్ చిత్రపటాన్ని దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కమలాపూర్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. దివంగత ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బండి సంజయ్ చిత్రపటంతో కూడిన ఫ్లెక్సీని బుధవారం రాత్రి స్థానిక బస్టాండ్ కూడలిలో దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా యుద్ధనౌక, దివంగత గద్దర్‌పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం గజ్జె కట్టి గళం విప్పిన గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొండపాక మనీష్, అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ధర్ముల శ్రీకాంత్, అసెంబ్లీ కార్యదర్శి పైస శరత్, మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, కుమ్మరి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శులు పాక అనిల్, పుల్ల వెంకటేష్, గాలీబ్ నవీన్, కార్యదర్శులు మిల్కూరి అరవింద్, ఎండీ.ఆసిఫ్, మొగిలిచెర్ల శ్రీనివాస్, యూత్ నాయకులు ఆకినపెల్లి శ్రీకాంత్, నాగరాజు, సత్యపాల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల విడుదల నిర్ణయం హర్షణీయం


కమలాపూర్ : సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కమలాపూర్ : దళితబంధు రెండో విడత నిధులు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం దళితులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోడేటి భిక్షపతి మాట్లాడుతూ.. దళితబంధు రెండో విడత నిధులు ప్రణవ్ కృషితోనే విడుదల కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎల్లప్పుడు దళితుల పక్షాన ఉంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని కొనియాడారు. దళితులు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తౌటం రవీందర్, బాలసాని రమేశ్‌గౌడ్, చరణ్‌పటేల్, కుమారస్వామి, రమేశ్, రవీందర్, శ్రీనివాసరావు, రాంచంద్రం, రాజిరెడ్డి, తిరుపతి, ఇంద్రసేన, పర్శరాములుగౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు తిరుపతి, శివకృష్ణగౌడ్, కృష్ణమూర్తి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

వేటగాళ్లపై చర్యలు తీసుకోవాలి


మొగుళ్ల చెరువును సందర్శిస్తున్న వైల్డ్‌లైఫ్ బృందం

శాయంపేట : అటవి జంతువులు, పక్షులను వేటాడి హతమార్చుతున్న వేటగాళ్లపై చర్యలు తీసుకోవాలని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షుడు ఇందారం నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు జిల్లా అటవీ శాఖ అధికారికి బుధవారం వినతిపత్రం అందించారు. పత్తిపాక గ్రామంలోని మొగుళ్ల చెరువులో పక్షులను వేటాడుతున్న వ్యక్తులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. ఈనెల 27న కొంత మంది వ్యక్తులు చెరువులో విష గుళికలు చల్లి నీటి కోసం వచ్చిన పక్షులను వేటాడారని తెలిపారు. వెంటనే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. అనంతరం చెరువును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ కార్యదర్శి చెలుపూరి శ్యామ్‌సుందర్ శర్మ, జాయింట్ సెక్రటరీ పిట్టల రవిబాబు, సభ్యులు సునీల్ పాల్గొన్నారు.

బండి సంజయ్ చిత్రపటానికి క్షీరాభిషేకం


బండి సంజయ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

కమలాపూర్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చిత్రపటానికి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో భాగంగా నాలుగు పథకాలకు సంబంధించి నిర్వహించిన గ్రామసభల్లో ప్రజల నుంచి నిలదీతలు, నిరసనలు వ్యక్తం అయ్యాయని అన్నారు. దీంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు పద్మశ్రీ అవార్డులపై రాజకీయం చేస్తోందని ఆరోపించారు. మీడియా సమావేశంలో జర్నలిస్టులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి కొందరు కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారని, అందుకు ప్రతిగా తాము 'బండి' చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్లు పేర్కొన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు సారయ్య, బండారి సుధాకర్, బీజేపీ నాయకులు బోగి భిక్షపతి, జెట్టి సారంగపాణి, ఇనుగాల రత్నాకర్, భూపతి ప్రవీణ్, జక్కుల రమేశ్, చేరాల రాంబాబు, ఎండీ.రాజ్‌మహ్మద్, పెండ్యాల ప్రభాకర్‌రెడ్డి, రావుల ఆకాశ్, మేడిపెల్లి రాజు, చిట్టి సుందరయ్య, తూర్పాటి భాస్కర్, కుమార్, రాజేందర్, తిరుతపి, శివ, రాంప్రసాద్, రవి, అన్వేష్, మహేశ్ పాల్గొన్నారు.

నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలి

- ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

పరకాల : నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని నాగారం, లక్ష్మీపురం, వెంకటాపురం, పైడిపల్లి, హైబోతుపల్లి గ్రామాల్లో గల నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖాళీ సంచుల్లో స్థానికంగా దొరికే మొక్కలు నాటాలని సూచించారు. చాలా సంచులు ఖాళీగా ఉండటంతో వాటిలో పూలు, కురగాయాల విత్తనాలు నాటాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నారా.. లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిష్టర్‌ను పరిశీలించారు. ఏపీఓ ఇందిర, పంచాయతీ కార్యదర్శులు దినేశ్, రిజ్వానా, ఫీల్డ్ అసిస్టెంట్ కోమల, చిరంజీవి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ఆత్మకూరు : ఉపాధి హామీ పథకంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న తమకు వేతనాలు అందించాలని ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీఓ రాజిరెడ్డి మాట్లాడుతూ.. మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని టీఏలు సురేష్, శ్రీధర్, సీఓలు రాజు, మధు పాల్గొన్నారు.